# నాకు ఓ సెల్ కొని పెట్టరూ!

— జి. రంగబాబు

క్రైమ్ కథల పోటీలో
ప్రత్యేక సంచిక కోసం
ఎంపిక చేయబడిన కథ



"సారేజహాసే అచ్చా...హిందూస్థాన్ హమారా... హమారా..."

ఆమ్యూజిక్ వచ్చిన వేపుకి చూసాను - అప్రయత్నంగా, చేస్తున్న పని ఆపుచేసి. సెల్‌ఫోన్, ఎవరీ దేశభక్తుడు. ఇంతటి దేశభక్తి గీతాన్ని రింగ్‌టోన్‌గా పెట్టుకున్నవాడు.

ఇప్పుడంతా 'లంచ్‌కొస్తావా.. మంచెకొస్తావా....' అనో 'చూపుల్తో గుచ్చిగుచ్చి చంపకే....' అనో ' అ....' అంటే అమలాపురం..... 'ఆ' అంటే ఆహాపురం' అనో ఇలాంటి క్రేజీ ట్యూన్స్ (జనాల్లోకి సూపర్‌ఫాస్టుగా దూసుకెళ్ళిపోయి క్షణాల్లో పాపులర్ అయ్యే ట్యూన్స్) రింగ్ టోన్స్‌గా కావాలనుకుంటున్నారు. ఏదైనా కొత్త సినిమా రావడం భయం - ఫలానా పాట రింగ్‌టోన్‌గా కావాలనుకుంటున్నారా ! అయితే ఎస్.ఎమ్.ఎస్. చేయండి' అంటూ టీ.వీ.ల్లో హోరెత్తించేస్తున్నారు. అలాంటిది 'దేశభక్తి గీతం' అందులోనూ ఇంతటి అత్యద్భుతమైన పాటను రింగ్‌టోన్‌గా పెట్టుకున్నాడంటే 'వీడు సామాన్యుడు కాదు' వీరశూర. అరివీర భయంకర దేశభక్తుడై వుండాలి. ఏమైతేనేం చాలా కాలానికి ఓ దేశ భక్తుణ్ణి కనులారా చూద్దామని.....చేస్తున్న పనిని అలాగే ఉంచి అటువైపే చూస్తున్నాను.

కౌంటర్ దగ్గర క్యాష్ కట్టడాన్కి వచ్చినట్లున్నాడు. క్యూలో ఉన్నాడు. సెల్ మోగగానే.. " కాస్త ఈ ప్లేస్ చూస్తూండండి మాష్టారూ!" అని వెనక నిలబడిన ఆయనకు చెప్పి క్యూలో నుండి ఇవతలకు వచ్చాడు.

జేబులో నుండి సెల్‌తీసి - బటన్ నొక్కి అందులో డిస్‌ప్లే అయిన నెంబర్‌ని ఒక్కక్షణం గమనించి "ఆ చెప్పరా బావా, ఎక్కణ్నుంచి?"

అవతలి నుండి ఏంచెప్పాడో ఏమో..... అది విని "బస్‌లో నుంచా.. ఏమిటి విషయం?"

"......."

" ఏమిటీ? కండక్టరు రూపాయి ఇవ్వలేదా? చిల్లర లేదంటున్నాడా? ఎంతధైర్యం వాడికి? ఏసెయ్ లేకపోయావా?"

"........"

" దీనికి నా పర్మిషన్ ఎందుకురా? మనకే చిల్లర లేదని చెబుతాడా, బద్మాష్! వాడి దగ్గరున్న కేష్ బ్యాగు, టిక్కెట్లు వీలయితే మిగతా ప్రయాణీకుల దగ్గరున్న సొమ్ము, నగలు తీసుకుని..... అందర్నీ దించేసి పెట్రోలుపోసి తగులబెట్టెయ్...... తిక్క కుదురుద్ది నాకొడుక్కి..... వెధవ.... రూపాయి మింగేద్దామనే?"

నాకు కళ్ళు తిరుగుతున్నట్లనిపించింది. కండక్టరు రూపాయి ఇవ్వలేదని పాతిక రూపాయల బిల్లు కనీసం అయ్యే సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారా? వీడేమో బస్సునే లూటీ చేసేసి ఏకంగా తగులబెట్టేయమని సలహా ఇవ్వడమా? డాబాపై తిరుగుతూ ఎంచక్కా ఆవిడ

స్నేహితురాళ్లతోనూ, బంధువులతోనూ మాట్లాడు కుంటూ వుంటుంది. పడి పడి నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటూ - ఫోన్లో, నాక్కూడా వినబడేలా బిగ్గరగా మాట్లాడు తుంటుంది. మనం కూడా సెల్ కొనుక్కుంటే నేను కూడా ఆవిడలా ఫోజుకొట్టొచ్చు కదా!"

"మనకెందుకే సెల్? మనకు ఫోన్లలో మాట్లాడే బంధువులు ఎంతమందున్నారని? ఇకనేను ఉంటేఇంట్లో, లేకుంటేఆఫీసులో- అంతేగా. మరెక్కడికీ వెళ్లే సమస్యే ఉండదు. నాతో మాట్లాడాలనిపిస్తే ఆఫీసుకు ఫోన్ చేస్తే సరిపోతుంది."

"అది కాదండీ. మనకు లేండ్ ఫోనున్న మాట నిజమేగానీ-ఆవిడలా సెల్ పట్టుకుని అందరికీ కనబడేలా గొప్పగాకనబడాలని నాకూ మహా కోరికగా వుంది. ఆవిడకేనా సెల్ కొనుక్కో గల కెపాసిటీ, మనకు లేదా? ఇక- నేను మాట్లా దేది కేవలం మీతోనే. నేనెప్పుడు ఊరెళ్ళినా మీరూ నాతో మాట్లాడొచ్చు మీరొకటి, నేనొకటి కొనుక్కుంటే. మీరు ఆఫీసులో ఉన్నప్పుడు మీ జేబులో సెల్ మోగితే మీకెంతగౌరవం? మీ కెంత విలువా, ఆలోచించండి. నాకోసం ఆమాత్రం చెయ్యలేరా?" ఆఖరిఅస్త్రం ప్రయోగించింది.

'ఇందాక కాఫీ ఇచ్చినప్పుడే అను కున్నాను ఏదో ఉండి తీరుతుందని. నాలో నేను అను కుంటుండగానే-

మా ఇంటి దోభీ రాజయ్య వచ్చాడు - "అమ్మగారూ! బట్టలేమయినా వున్నాయా? తొందరగా పడేయండి. అవతల మరో చోటికి వెళ్లాలి" అన్నాడు.

"ఏంట్రా? అంత తొందర? కాస్తాగు"

"లేదమ్మగారూ. టైమ్‌లేదు. అవతల - నేను వెళ్లకపోతే ఆ అపార్టుమెంట్లోని బాబు గారు ఆఫీసుకు వెళ్లిపోతారు. మళ్లీ సాయంత్రం వరకూ రారు. ఇప్పుడే నా సెల్‌కి ఆయన ఫోన్ చేస్తే - మరో పదినిమిషాల్లో వస్తున్నానని చెప్పాను" అంటుండగానే వాడి జేబులోని సెల్ మోగింది. వెంటనే వాడు జేబులోనుండి సెల్ తీసి చెవిదగ్గర పెట్టుకుని 'హలో' అన్నాడు.

"ఇదిగో వచ్చేస్తున్నాను. దారిలోనే ఉన్నాను. మీ దగ్గరకే బయలుదేరానండి. ఇంతలోనే మీ నుండి కాలొచ్చింది. ఉంటా నయ్యా." అంటూ మళ్లీ జేబులోకి తోసేశాడు.

నాకూ, మా ఆవిడకీ కళ్లు బైర్లు కమ్మాయి. జరిగింది కలో, నిజమో తేల్చుకోలేని పరిస్థితిలో పడిపోయాం. చాకలి రాజయ్య కూడా సెల్ మెయిన్‌టైన్ చేస్తున్నాడు! నేను మా ఆవిడ కళ్లలోకి సూటిగా చూడలేకపోయాను. ఆవిడ కళ్లలోని భావాలు చూడకుండానే నేను చదివేయ గలిగాను. ఎలాగో నోరు పెగల్చుకుని అడిగాను.

"వీడా దేశభక్తుడు! హతవిధీ.... ఎంతటి దారుణం? ఈ టెక్నాలజీ ఈ విజ్ఞానం మానవుల వికాసానికి బదులు వినాశనానికి ఉపయోగపడుతోందా? సెల్‌ఫోన్లు...ఈవిధంగా పనికొస్తున్నాయా? గూండాలు, రౌడీషీటర్లు వారి కార్యకలాపాలకు చక్కగా సహకరిస్తున్నాయా?

నిజమే....వీటి సహాయంతో దొంగలు, గూండాలు వాళ్ల నెట్‌వర్కు బాగా డెవలప్ చేస్తున్నారు. అనుక్షణం ఒకరికొకరు సెల్‌ఫోన్లలో మాట్లాడుకుంటూ వారి ఏక్టివిటీస్ ఏక్టివ్‌గా కొనసాగిస్తున్నారు.

ఛ....ఛ.... అనవసరంగా నాపని పాడుచేసుకుని ఇదంతా గమనిస్తూ కూర్చున్నాను. ఈ కిరాతకుణ్ని దేశభక్తునిగా పొరబడినందుకు నన్ను నేనే తిట్టుకున్నాను.

ఆఫీసయ్యాక ఇంటికెళ్లగానే శ్రీమతి కాఫీ తెచ్చి అందించింది. అంత ప్రేమగా కాఫీ తెచ్చి అందిస్తే - ఏదో అడగబోతుందని అర్థం... ఏమై ఉంటుందా అని ఆలోచిస్తుండగా ఫోన్ మోగింది. రిసీవర్ ఎత్తి 'హలో' అన్నా.

"నేను.... కూర్మేష్‌ని... సెల్‌లోంచి మాట్లాడుతున్నా"

"సెల్‌లోంచా? నిన్నుజైల్లో ఎప్పుడు పెట్టార్రా? ఏం జేశావు?" అన్నాను కంగారుగా

అవతల్నుంచి పెద్దపెట్టున నవ్వు విని పించింది." సెల్ అంటే జైలు కాదురా సెల్‌ఫోన్ లోంచి మాట్లాడుతున్నాను"

"చంపావ్‌పో...... ఇంకా నిన్నెక్కడ జెల్లో పెట్టారోనని హడలిచచ్చా... అయినా ఏంట్రా? ఎంత సెల్‌ఫోన్ లోంచి మాట్లాడితే మాత్రం ప్రత్యేకంగా 'సెల్‌లోంచి మాట్లాడుతున్నా' అని చెప్పాలేంటి? 'హలో' అంటే సరిపోదా? దానికీ తోకెందుకు?"

"ఎందుకంటావేంట్రా? సెల్‌ఫోన్ ఇప్పుడు స్టేటస్ సింబల్. అలా చెప్పాలి కూడా. లేకుంటే ఏ లాండ్‌లైన్లోంచో మాట్లాడుతున్నానని అనుకుంటారంతా."

"అనుకుంటే? ఏం పోతుంది?"

"ఏం పోదు అని అడుగు. మన పరు వంతా మంటగలిసిపోతుంది పెంటకుప్పమీద పడిపోతుంది. లేక పోతే-ఈ రోజుల్లో కూడా ఇంకా లేండ్‌లైనూ, లేండ్‌ఫోనూ ఏంట్రా? అసహ్యంగా! సెల్‌ఫోన్‌లో మాట్లాడటమే ఇప్పటి ఫాషన్.... స్టైల్‌లో కాంటాక్టు చేసేవారే ఇప్పటి జనరేషన్" అన్నాడు అవతల్నుంచి గొప్పగా.

'వీడిప్రాసలు తగులబెట్టా' అని మనసులో అనుకుని మాట్లాడవలసిన ఆ నాలుగు మాటలూ మాట్లాడేసి 'నెక్స్ట్ టైమ్ స్టైల్‌లో కాంటాక్టు చేస్తాలే' అని చెప్పాకగాని వాడు ఊరుకో లేదు.

"ఏమండీ... మనమూ సెల్‌ఫోన్ కొను క్కుందామండీ....అందరికీ ఉంది. మనకి తప్ప. ఎదురింటి కామం... అదేనండీ కామాక్షి కూడా రోజంతా సెల్ పట్టుకుని

"ఒరే.... నీకూ సెల్లేంట్రా నిజంగా అంత అవసరమా?"

"అవసరమా అని మామూలుగా అంటా రేంటండీ. చాలా అవసరం. యమా అవసరం. ఇదే గనకలేకపోతే ఈ సిటీలో మా పని చాలా కష్టం."

"ఎలాగో?"

"ఎలాగంటారా? చానా ఇళ్లలో మొగుడూ, పెళ్లాలిద్దరూ ఉద్యోగాలకి వెళ్లి పోతుంటారండి. మేం వెళ్లే టైంకి వాళ్లు ఇంట్లో ఉండరు. అంతదూరం వెళ్లాక తీరా వాళ్లు లేకపోతే మాకు చాలా నష్టం. అందుకని ఎప్పటికప్పుడు మేం సెల్‌ఫోన్లో మాట్లాడుకుని, ఏ టైంలో ఉంటారో కనుక్కుని ఆటైంలోనే వెళ్తాను. అలాగే-వాళ్లు బట్టలు పోగైన వెంటనే నాసెల్‌కి చేస్తారు.

అప్పుడు వెళ్తాను. దీనివల్ల నాకు టైం, శ్రమ, డబ్బు ఆదా అవుతాయి. నాకు ఖాళీ లేదనుకోండి. నా తమ్ముడినో, మా నాన్ననో పంపిస్తాను. వాళ్లకూ సెల్‌లున్నాయి."

"ఏంటీ? మీనాన్నకీ, తమ్ముడికీ కూడా సెల్‌ఫోన్లున్నాయా?"

ఇద్దరం ఒక్కసారే ఆశ్చర్యపోయాం.

"అదేంటయ్యగారూ? అట్టా ఆశ్చర్య

పోతారు! ఈ రోజుల్లో ఇది లేకపోతే క్షణమైనా గడవదు, మానాంటోళ్లకి."

"మరి, అంతరెంట్ ఎలా కడుతున్నావు? అలాగే ఇన్ని సెల్‌ఫోన్లు కొనాలంటే బాగా డబ్బు కావాలి కదా!"

"డబ్బుదేముందమ్మగారూ, మళ్లీ సంపాదించుకోవచ్చు. నాలుగు ఇళ్లు ఎక్కువ చూసుకుంటే సరి. కానీ ఇలాంటి హోదా ఎన్ని జన్మలెత్తితే వస్తాది? మేమందరం గ్రూపు స్కీంలో తీసుకున్నాం. మా గ్రూపులో ప్రతి ఒక్కరికీ ఒక నెంబరు ఫ్రీ. ఎంత సేపు మాట్లాడు కున్నా బిల్లుపడదు." వాడు చెప్పుకుపోతున్నాడు.

"ఓహో.... అందుకేనా మొన్న రైలు ప్రయాణంలో నా ఎదుటి సీట్లోవాడు సుమారు మూడు గంటలసేపు మాట్లాడాడు- అవతలి వ్యక్తితో. మాట్లాడుతున్నంత సేపూ సెల్ భుజానికీ చెవికీ మధ్యలో పెట్టుకుని మెడతోనే పట్టుకుని చేతుల్తో వేరే పనులు చేస్తూ మాట్లాడాడు. ఒకసారి కాళ్లు కిటికీలో పెట్టి మరోసారి పై బెర్తుమీదికెక్కి మధ్యలో టాయిలెట్‌కి వెళ్లి ఒకసారి చేతులతో ఏదో ఒకటి చేస్తూ.... అసలు సెల్‌ను చేతితోనే పట్టుకోలేదు. అందుకేనట ఈ మధ్య చాలామంది మెడజబ్బులతో బాధపడుతున్నారని సర్వేలో తేలింది. ఇంతసేపు మాట్లాడుతున్నాడేంటా, బిల్లు వేలల్లోకి చేరిపోదా- అనిపించింది. కారణం ఇదా?' అని మనసులోనే అనుకుని ఆఖరుకి రాజయ్య అండ్‌ఫ్యామిలీ కూడా సెల్ మెంటైన్ చెయ్యడం చూసిన మా ఆవిడ హుకుం జారీచేసింది. "రేపు సాయంత్రానికల్లా మీకొకటి, నాకొకటి సెల్‌ఫోన్లు కొని తీసికొనిరండి." అని

చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ, కంటిలోని నలుసు, కాలిముల్లు ఎలా బాధ పెడతాయో అంతకంటే ఎక్కువగా ఇల్లాలిపోరు వుంటుందని మహానుభావుడు వేమన ఎంత చక్కగా చెప్పాడు..... తప్పదింక. వెంటనే ఓ మిత్రుణ్ని తీసుకెళ్లి సెల్‌ఫోన్ల షాపుకెళ్లి రెండు సెల్‌ఫోన్లు, వాటికి కవర్లు, మెడకి కుష్టు రోగులకి తగిలించినట్లు ఒక త్రాడు - మెడకు తగిలించుకోవడాన్కి.... ఇంకా చెవిటి మిషన్ లాగా వుండే ఓ రిసీవరు, కావాలనుకుంటే ఎన్ని హంగులైనా చేసుకోవచ్చు. అవన్నీ కొనిపించాడు మర్నాటి నుండీ ఏక్టివేషన్ చేయబడుతుందిట. సరే... నేనొకటి తీసుకుని ఆవిడగారికొకటిచ్చాను. వాటిని చూడ్డమే ఆవిడ మొహం మతాబులా వెలిగిపోయింది.

నేనెక్కడున్నా ఆవిడకి దొరకాలంట. ఏ రోడ్డుమీదున్నా, ఏ మార్కెట్‌లోనున్నా ఆవిడకు నేను దొరికే వీలుండాలట. ఆవిడకి ఎప్పుడు ఫోన్ మూడొస్తుందో.... అంతకంటె ముఖ్యమైన విషయం. కామాక్షి ఎప్పుడు మేడ ఎక్కి సెల్‌లో మాట్లాడుతుందో అదే టైముకి తను కూడా నాకు చేస్తుందట. బావుంది. అసలు సంగతి అదీ.... లేకుంటే ఇంట్లోంచే తనకు ఫోన్ చెయ్యొచ్చు. ముఖ్య కారణం ఆవిడ ముందర గొప్పలు పోవాలని.

మర్నాటినుండీ నాకు మొదలయ్యాయి - పాట్లు. సెల్‌పోట్లు.... కత్తిపోట్ల కంటే దారుణంగా హింసించే పోట్లు. స్కూటర్ మీద ఆఫీసుకు వెళ్తుంటే జేబులోని సెల్ కీచుమంది.... స్కూటర్ కూడా కీచుమని శబ్దం చేస్తూ ఆగింది... కాదు ఆపవలసి వొచ్చింది. ఓ ప్రక్కగా స్కూటర్‌ని పెట్టి సెల్ చూస్తే - శ్రీమతి గారే - "ఏమిటి విషయం? ఇప్పుడేగా బయలుదేరాను. అంతలో ఏమైంది?" అడిగాను.

"మూడొచ్చిందండీ.... మీకు ఫోన్ చెయ్యాలన్న మూడ్ వొచ్చింది. చేశాను.... తప్పా?" ఇంతకూ ఎక్కడున్నారిప్పుడు?" కూకట్ పల్లిలోనా? బాలానగర్‌లోనా?"

"ఇప్పుడదంత అవసరమా? రోడ్డుమీద ఉన్నాను. మధ్యలో ఆపి ఈ సోదేంటి? ఆఫీసుకేగా బయలుదేరింది. మధ్యలో ఇవన్నీ రాక తప్పవు కదా. ఇది తెలుసుకోవడాన్కి సెల్ లోంచి మాట్లాడ్డం ఎందుకే?"

"అదికాదండీ. ఇప్పుడే కామాక్షి దాబా పైనుండి సెల్ పట్టుకుని పోజు కొడుతోంది. నేనూ - దానికి కనబడేలా మేడపైకెక్కి సెల్‌లో నుండి మాట్లాడుతున్నా. ఆవిడ ఇటువైపే చూస్తోంది. మరి ఏదోఒకటి మాట్లాడాలి కదా... అందుకని..."

"అదీ.... అలా చెప్పు....."

"మీక్కూడా రోడ్డు మధ్యలో సెల్ మోగితే ఒకరకమైన ప్రెస్టేజే కదండీ."

'నీ ప్రెస్టేజీ తగులబెట్టా, అదెవత్తో సెల్‌లో మాట్లాడుతుందని నన్ను చంపుతున్నావు కదే' అని మనసులోనే అనుకుని "సరే పెట్టెయ్.... నాకు ఇప్పటికే లేటయింది" అనేసి, స్కూటర్ స్టార్టు చేసి ఆఫీసుకు దూసుకుపోయాను.

ఆఫీసులో కూడా సెల్‌ఫోను కొన్నం దుకు బలవంతంగా టీపార్టీ లాక్కున్నారు. ఖర్చులో ఖర్చు అనుకుని పార్టీ ఇచ్చేశాను. అందరూ కంగ్రాచ్యులేషన్స్ చెబుతున్నారు. అది అభినందనో, కమ్మకట్టడమో తేల్చుకోలేక పోయాను.

వారంరోజులు గడిచాయి. ఈ వారం రోజులూ రకరకాలుగా సెల్‌తో చిత్రహింసలకు గురిచేసింది.

ఒకరోజు ఆఫీసు కాంటీన్‌లో టీ త్రాగుతుంటే సెల్ మోగింది. గబుక్కున టీ షర్టుమీద పడి షర్టు పాడైంది.

ఒకసారి బాస్‌తో సీరియస్‌గామాట్లాడుతుంటే సెల్ మోగింది. 'భోజనం చేశారా? కూర ఎలా వుంది?' అనడిగింది.

ఒకసారి టాయిలెట్‌లో ఉండగా మ్రోగింది- 'ఏం చేస్తున్నారు' అనడిగితే చెప్పాను టక్కున పెట్టేసింది. సెల్ ఆఫ్ చేసేద్దామంటే చెయ్యకూడదని ఇన్‌స్ట్రక్షన్సు. అలాగే భరించాను.

రోజులాగే ఈరోజు కూడా ఆవిడ హింసను భరించి - ఇల్లు చేరుకున్నాను. శ్రీమతి నాదగ్గరకు గబగబ వచ్చి-

"ఏవండీ! మీకీ విషయం తెలుసునా? కామాక్షిది నిజం సెల్‌కాదంట. దాని ఖరీదు కేవలం ముప్పైరూపాయలు మాత్రమేనట. అచ్చం సెల్‌ఫోన్‌లాగే వుంటుంది. మ్యూజిక్ వస్తుంది.... బటన్ నొక్కితే. చిన్నపిల్లలు ఆడుకునే సెల్‌ఫోనట. ఇన్నాళ్లూ మనల్ని ఎంత మోసం చేసిందో చూడండి. అది నిజంది అనుకుని మీ చేత రెండు సెల్‌ఫోన్లు కొనిపించాను కదండీ, మీకిష్టం లేకపోయినా. ఇందాకే ఆమె క్రింది వాటాలో ఉంటున్నావిడ- చెప్పింది. ఆవిడ కామాక్షిని సెల్ నెంబరడిగితే నవ్వి- 'ఇది ఉత్తుత్తిదే. ఏదో కాలక్షేపానికి మేడ మీదకెళ్లి- మ్యూజిక్ వింటుంటాను.' అందట" అంది.

నాకు మరేం వినబడటంలేదు. దబ్బున క్రింద పడ్డా. నాజేబులోని సెల్‌ఫోన్ మోగిన సంగతే నాకు తెలీలేదు- స్పృహలో లేకపోవడం వల్ల.